విగ్రహ ప్రతిష్ఠకు ఆహ్వానం అందజేత

ఎంపీ రాములుకు ఆహ్వానాన్ని అందజేస్తున్న గ్రామస్తులు

ఆమనగల్లు, మార్చి 10 : మండల పరిధిలోని పోలేపల్లి గ్రామస్తులు ఆదివారం హైదరాబాద్‌లో నాగర్‌కర్నూల్ ఎంపీ రాములుకు విగ్రహ ప్రతిష్ఠ ఆహ్వానపత్రాన్ని అందజేశారు. ఈ నెల 20న రేణుకా ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం, కల్యాణానికి హాజరవ్వాలని కోరారు. కార్యక్రమంలో వగ్గు ప్రభాకర్, వగ్గు లాలయ్య, దార్ల దశరథం, వగ్గు కృష్ణయ్య , జంతుక వెంకటయ్య, వగ్గు శివ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం వల్ల ఎంతో పుణ్యం

● చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్లటౌన్: అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

చేవెళ్లటౌన్, మార్చి 10: అన్నదానం చేయడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మహాశివరాత్రి జాతరను పురస్కరించుకుని లక్ష్మీవేంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో మాజీ ఎంపీపీ బాల్‌రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రభాకర్, కవడి తిరుపతి రెడ్డి, మంగలి యాదగిరి, నర్సింహులు, వెంకటేశ్, మహేశ్, మంగలి ప్రభు, శేఖర్ రెడ్డి, బాలు, విష్ణు, శ్రీనివాస్ పాల్గొన్నారు.అదే విధంగా శివరాత్రి జాతరకు వచ్చే భక్తుల కోసం చేవెళ్ల గ్రామానికి చెందిన జైపాల్ రెడ్డి కూడా వేంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో అన్నదానం చేశారు.

అన్నిదానాల కన్నా అన్నదానం మిన్న

అన్నిదానాల కన్నా అన్నదానం మిన్న అని చేవెళ్ల సీఐ లక్ష్మీరెడ్డి అన్నారు. మహాశివరాత్రిని పురస్కరించుకుని చేవెళ్ల మండల కేంద్రంలోని పుష్కరిణి ఆవరణలో మహాశివరాత్రి జాతరకు వచ్చిన భక్తుల కోసం చేవెళ్లకు చెందిన జగన్నాథ్‌రెడ్డి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, నాయకులతో కలిసి ప్రారంభించారు.

అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సీఐ లక్ష్మీ రెడ్డి

16నుంచి వెంకన్న బ్రహ్మోత్సవాలు

● ముస్తాబవుతున్న వేంకటేశ్వర స్వామి ఆలయం ● ఐదు రోజుల పాటు నిర్వహణ

ఆమనగల్లు, మార్చి 10 : పట్టణంలోని అలివేలు మంగ సమేత వెంకటగిరి వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 16 నుంచి 20వరకు బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నామని ప్రధాన అర్చకుడు గూడ కృష్ణమాచార్యులు తెలిపారు. ఉత్సవాల నేపథ్యంలో ఆలయాన్ని ముస్తాబు చేస్తున్నామన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఏడాది ఐదు రోజుల పాటు బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల16న విష్వక్సేన ఆరాధన, పుణ్యా హవాచనం, 17న శ్రీవారి మహాభిషేకం, ఎదుర్కోళ్లు, 18న వేంకటేశ్వర స్వామి తిరుకల్యాణం, అనంతరం భక్తులకు అన్నదాన వితరణ, 19న రథోత్సవం, రాత్రి దీపోత్సవం, అభయాంజనేయ, మార్కండేయ భక్త భజన, 20న సుదర్శన హవనం, చక్రతీర్థం, పూర్ణాహుతి, అనంతరం శ్రీవారి బ్రహోత్సవాలు ముగుస్తాయని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

రాష్ట్ర పొల్యూషన్ బోర్డు సభ్యుడిగా సత్యనారాయణరెడ్డి

సత్యనారాయణరెడ్డి

చేవెళ్ల రూరల్, మార్చి 10 : తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (కాలుష్య నియంత్రణ మండలి) సభ్యుడిగా మండలంలోని దేవునిఎర్రవల్లి గ్రామానికి చెందిన సత్యనారాయణ రెడ్డిని ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పొల్యూషన్ బోర్డు చైర్మన్‌గా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉండగా, బోర్డు సభ్యులుగా నలుగురు కొనసాగనున్నారు. సత్యనారాయణరెడ్డి గతంలో దేవునిఎర్రవల్లికి సర్పంచ్‌గా సేవలందించారు. ప్రస్తుతం ఆయన రాష్ట్ర పంచాయతీ చాంబర్స్ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.

13న కవయిత్రి మొల్లమాంబ జయంతిని నిర్వహించాలి

ఇబ్రహీంపట్నంరూరల్, మార్చి 10 : తొలితెలుగు కవయిత్రి ఆత్మకూరి మొల్లమాంబ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించాలని కుమ్మరి సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు కాసుల పాండు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కుమ్మరుల ఆరాధ్యదైవమైన మొల్లమాంబ జయంతిని పురస్కరించుకుని నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించాలని కోరారు.

వరకట్న వేధింపులు తాళ లేక వివాహిత ఆత్మహత్య

మొయినాబాద్, మార్చి 10: అదనపు వరకట్నం వేధింపులు తాళలేక ఓ వివాహిత ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన మొయినాబాద్ పీఎస్ పరిధిలోని చిలుకూరులో ఆదివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు.. సరూర్‌నగర్ మండల పరిధిలోని నందనవనం ప్రాంతానికి చెందిన ఆలకుంట భీమమ్మ, బుజ్జిబాబుల రెండో కూతురు లావణ్య (18)ను ఐదు నెలల క్రితం సంగారెడ్డి జిల్లా చర్లగూడెం గ్రామానికి చెందిన పందిగోటె రవికి ఇచ్చి వివాహం చేశారు. వీరిద్దరూ మొయినాబాద్ మండల పరిధిలోని చిలుకూరు గ్రామంలో ఉన్న జేఎన్ఎన్ఆర్‌యూ గృహ సముదాయంలో నివాసం ఉంటున్నారు. లావణ్య ఇండ్లల్లో పని చేస్తుండగా, రవి జీహెచ్ఎంసీలో ఆటో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. నెల క్రితం నుంచి రవి లావణ్యతో గొడవ పడుతున్నాడు. పెళ్లి సమయంలో ఎలాంటి కట్నం ఇవ్వలేదని ఇప్పుడు తీసుకురావాలని మానసికంగా, శారీరకంగా వేధించేవాడు. గొడవ పడిన ప్రతిసారి లావణ్య తల్లి భీమమ్మ వారి వద్దకు వచ్చి నచ్చ చెప్పి వెళ్లేది. ఆదివారం తెల్లవారు జామున మళ్లీ గొడవపడ్డారు. దీంతో వేధింపులు తాళలేక ఇంట్లో ఫ్యాన్ రాడ్‌కు చున్నీతో ఉరి వేసుకున్నది. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని కారణాలను తెలుసుకున్నారు. లావణ్య తల్లి భీమమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ఘనంగా వేంకటేశ్వరస్వామి దోపోత్సవం

వేంకటేశ్వర స్వామిని ఊరేగింపుగా తీసుకెళ్తున్న భక్తులు

ఆటపాటలతో అమ్మవారి ఆభరణాలు దోచుకుంటున్న చెంచులు

చేవెళ్లటౌన్, మార్చి 10: చేవెళ్ల లక్ష్మీవేంకటేశ్వరస్వామి దోపోత్సవాన్ని కనుల పండువగా సాగింది. మహాశివరాత్రి జాతర సందర్భంగా శనివారం రాత్రి 10 గంటల నుంచి తెల్లవారుజాము వరకు చేవెళ్ల మండల కేంద్రంలోని లక్ష్మీవేంకటేశ్వరస్వామి వారి దోపోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామి వారిని దేవాలయం నుంచి స్వామి వారి పుష్కరిణి వరకు ఊరేగింపుగా డప్పు చప్పులతో అంగరంగ వైభంగా స్వామి వారిని తీసుకొచ్చారు. అలివేలుమంగమ్మను సైతం పుష్కరిణి వరకు తీసుకొచ్చారు. అనంతరం చెంచువారు ఆట పాటల మధ్య స్వామి ఆభరణాలను దోచుకోవడం జరిగింది. సీఐ లక్ష్మీరెడ్డి నేతృత్వంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, శ్రీకాంత్, శ్రీపాదు, వామనాచారి, అనంతపూజారి పాల్గొన్నారు.

చేవెళ్లటౌన్: దోపోత్సవాన్ని తిలకిస్తున్న భక్తులు

నేటితో ముగియనున్న బ్రహ్మోత్సవాలు

షాద్‌నగర్‌రూరల్, మార్చి 10 : మరో కాశీక్షేత్రంగా ప్రసిద్ధిగాంచిన ఫరూఖ్‌నగర్ మండలంలోని ఉత్తరరామలింగేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఆదివారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం శివతీర్థంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నట్లు కార్య నిర్వహణ అధికారి శివకుమార్ తెలిపారు.

రథోత్సవం.. రమణీయం..

రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

ఇబ్రహీంపట్నం, మార్చి 10 : యాచారం మండలం నందివనపర్తి గ్రామంలో కొలువుదీరిన నందీశ్వర క్షేత్రంలో ఆదివారం రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయంలో కొలువుదీరిన శివలింగం, మహానంది, పార్వతీదేవి అమ్మవార్లకు ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. భక్తులు స్వామివారి రథాన్ని లాగేందుకు పోటీపడ్డారు. మూడు రోజులుగా సాగుతున్న జాతర ఆదివారం ముగిసింది.

ఆశయ సాధనకు కృషి చేయాలి

కడ్తాల్: సావిత్రీబాయిపూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు వెంకటేశ్, నాయకులు

చేవెళ్లటౌన్, మార్చి 10: సావిత్రీబాయి పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రామస్వామి అన్నారు. భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సావిత్రీ బాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆదిళవారం మండల కేంద్రంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళల హక్కుల కోసం పోరాటం చేసిన మహనీయురాలని కొనియాడారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, పార్టీ మండల సహాయ కార్యదర్శి ఎండీ మక్బుల్, మహిళా సంఘం మండల అధ్యక్షురాలు వడ్ల మంజూల పాల్గొన్నారు.

ఆదర్శంగా తీసుకోవాలి

కడ్తాల్ : మహిళల హక్కుల సాధనకై పోరాడిన సావిత్రీబాయిపూలేను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు పిప్పళ్ల వెంకటేశ్, టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీల ఫోరం జిల్లా గౌరవాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో బీసీ సంక్షేమ సంఘం, వివిధ పార్టీలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆమె వర్ధంతిని నిర్వహించారు. స్త్రీల హక్కుల కోసం సావిత్రీబాయి చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటేశ్, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్‌లు నర్సింహ, బీచ్చానాయక్, భీక్యానాయక్, నాయకులు భాస్కర్‌రెడ్డి, మోత్యానాయక్, జహంగీర్‌అలీ, రమేశ్, రవీందర్‌రెడ్డి, రాజేందర్‌యాదవ్, మూడ రవి, దాసు, మహేశ్, ప్రవీణ్‌గౌడ్, శంకర్, తరుణ్ పాల్గొన్నారు.

నేడు ఉమామహేశ్వరస్వామి కల్యాణం

అబ్దుల్లాపూర్‌మెట్, మార్చి 10 : బండరావిరాల గ్రామంలో ఈనెల 8 నుంచి 13 వరకు ఉమామహేశ్వరస్వామి ఆలయ 42వ వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. కల్యాణ రథోత్సవాల్లో భాగంగా ఆదివారం అమావాస్య సందర్భంగా గణపతిపూజ, అంకురార్పణ పుణ్యాహవాచనం, పుట్టబంగారం తేవడం, హోమం, రుద్ర హోమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. 11న ఉదయం 9 గంటలకు గ్రామ ముదిరాజ్ సంఘం వారిచే ఆంజనేయస్వామి అభిషేకం, యాదవ సంఘం వారిచే ధ్వజస్తంభం పూజ, సాయంత్రం 4 గంటలకు మాజీ సర్పంచ్ కొత్త లావణ్యాకిషన్‌గౌడ్ దంపతులచే రథశాలపూజ, సాయంత్రం 6 గంటలకు కొంతం రామారావు – కి.శే స్వరూపలక్ష్మి దంపతుల కుమారులచే ఉమామహేశ్వర కల్యాణం జరుగనున్నది. 12న ఉదయం 4 గంటలకు దిష్టి కుంభం, రథోత్సవం, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దుద్దిల్ల శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ తదితరులు హాజరుకానున్నారు.



ఉమామహేశ్వరస్వామి ఆలయం

కాంగ్రెస్ జిల్లా సెక్రటరీగా నర్సింగరావు



ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి నుంచి నియామకపత్రం అందుకుంటున్న నర్సింగరావు

పెద్దఅంబర్‌పేట, మార్చి 10: కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా సెక్రటరీగా పెద్దఅంబర్‌పేటకు చెందిన దాసరి నర్సింగరావు నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా నియామకపత్రం అందుకున్నట్లు నర్సింగరావు తెలిపారు. తనకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కొత్తపల్లి జైపాల్‌రెడ్డి, చిరంజీవి, కౌన్సిలర్ పసుల రాజేందర్ పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి చేయూత

ఇంటి నిర్మాణానికి స్టీల్, సిమెంట్ అందజేస్తున్న ఉప్పల చారిటబుల్ ట్రస్టు సభ్యులు

కడ్తాల్, మార్చి 10 : నియోజకవర్గంలోని పేద ప్రజల ఇండ్ల నిర్మాణాలకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చేయూతనందిస్తుందని ట్రస్టు చైర్మన్, తలకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ అన్నారు. ఆదివారం కల్వకుర్తి మండలంలోని మార్చాల గ్రామానికి చెందిన సానమౌని కృష్ణయ్య ఇంటి నిర్మాణానికి ఉప్పల ట్రస్ట్ తరపున స్టీల్, సిమెంట్, కంకరను అందజేశారు. కార్యక్రమంలో దారమోని గణేశ్, కిశోర్, సురేశ్, నాగరాజు పాల్గొన్నారు.

దైవ చింతనతో మానసిక ప్రశాంతత



పూజలు చేస్తున్న ఎంపీపీ దంపతులు

నందిగామ,మార్చి10: నందిగామ మండలం వెంకమ్మగూడ గ్రామంలోని శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవాలయంలో ఆదివారం ఎంపీపీ ప్రియాంకాశివశంకర్‌గౌడ్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు.

నేడు సమావేశం

అబ్దుల్లాపూర్‌మెట్, మార్చి 10 : బాటసింగారం రైతు సేవా సహకార సంఘం పాలకవర్గ సమావేశాన్ని సోమవారం ఉదయం 11.30 గంటలకు సంఘం ప్రధాన కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు మేనేజర్ ఐలేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షుడు లెక్కల విఠల్‌రెడ్డి అధ్యక్షతన జరిగి ఈ సమావేశంలో గతంలో చేసిన తీర్మానాలను పరిశీలించడంతోపాటు నూతన సభ్యత్వం కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలన, స్వల్ప కాలిక రుణాల మంజూరు తదితరవాటిపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. సభ్యులు సకాలంలో హాజరుకావాలని పేర్కొన్నారు.

14 మంది పేకాట రాయుళ్ల అరెస్ట్

పోలీసులు స్వాధీనం చేసుకున్న దొరికిన సెల్‌ఫోన్లు, డబ్బు

శంకర్‌పల్లి మార్చి10: 14 మంది పేకాట రాయుళ్లను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటన శంకర్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్‌వోటీ పోలీసుల కథనం ప్రకారం.. శనివారం రాత్రి శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధి బుల్కాపూర్‌లోని ఓ వ్యవసాయ క్షేత్రంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ ఎస్‌వోటీ పోలీసులు దాడి చేసి పలువురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 13 సెల్‌ఫోన్లు, రూ.1,24,260 నగదును స్వాధీనం చేసుకుని శంకర్‌పల్లి పోలీసులకు అప్పగించారు.

రోడ్డుపై కూలిన చెట్టు.. తప్పిన ప్రమాదం

ఇబ్రహీంపట్నం, మార్చి 10 : హైదరాబాద్–నాగార్జునసాగర్ రహదారిపై ఖానాపూర్ వద్ద ఆదివారం సాయంత్రం ఓ భారీ వృక్షం కూలి సాగర్‌రహదారిపై పడింది. ఆ సమయంలో రహదారిపై వాహనాలు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. దీంతో సుమారు గంటసేపు హైదరాబాద్ నుంచి నాగార్జునసాగర్ వైపు వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కాగా, ఇబ్రహీంపట్నం పోలీసులు స్థానికుల సహకారంతో రోడ్డుపై కూలిన చెట్టును తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు.

సాగర్‌రహదారిపై కూలిన చెట్టును తొలగిస్తున్న పోలీసులు, స్థానికులు..

గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి

విజేతలకు రూ.10వేల నగదు, బహుమతి అందజేస్తున్న మాజీ సర్పంచ్ నర్సింహులు

షాబాద్, మార్చి 10: గ్రామీణ ప్రాంతాల యువకులు క్రీడల్లో రాణించాలని సర్దార్‌నగర్ మాజీ సర్పంచ్ మునగపాటి నర్సింహులు అన్నారు. మండలంలోని సర్దార్‌నగర్ గ్రామంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న సర్దార్‌నగర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. విజేతలకు సర్పంచ్ వారి తల్లిదండ్రులు మునగపాటి అనసూయ,చంద్రయ్యల జ్ఞాపకార్థంగా రూ.10వేల నగదుతో పాటు మోమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...క్రీడలు శారీర ధారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడుతాయని చెప్పారు. ఆటలో గెలుపోటములను సమానంగా స్వీకరించి లక్ష్యం దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల క్రీడకారులను ప్రోత్సహించేందుకు తమవంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మామిడి ప్రదీప్, హరీశ్ పాల్గొన్నారు.

మాజీ మంత్రి హరీశ్‌రావును కలిసిన నేత

షాబాద్, మార్చి 10: షాబాద్ మండలానికి చెందిన బీఆర్ఎస్ యువజన విభాగం మండల కార్యదర్శి చర్ల జైపాల్ మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావును కలిశారు. ఆదివారం తన పుట్టినరోజు సందర్భంగా నగరంలో హరీశ్‌రావును కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. హరీశ్‌రావు కేక్ తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నాగరకుంట శ్రీకాంత్, నరెడ్లగూడ రాము తదితరులున్నారు.